RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

**మంచిమాట**

కుళ్ళిన పండ్ల మధ్య మంచి పండును ఉంచితే అది కూడా చెడిపోతుంది. చుట్టూ చెడ్డ మనుషులు ఉంటే మనిషి పరిస్థితి కూడా అంతే.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 217

బుధవారం, జూలై 22, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## తెలంగాణలో బీజేపీ బెంగాల్ ఫార్ములా

# రంగంలోకి కొత్త వ్యూహకర్తలు, గేమ్ ఛేంజ్..!!

**న్యూఢిల్లీ :** తెలంగాణ పైన బీజేపీ గురి పెట్టింది. దక్షిణాది పైన ఫోకస్ చేసిన పార్టీ నాయకత్వం తెలంగాణ ఎన్నికలను ఈ సారి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రాల్లో మరింతంగా బలపడే ఆలోచనల వేళ బీజేపీ అలర్ట్ అయింది. అందులో భాగంగా తెలంగాణలో కొత్త వ్యూహకర్త లను రంగంలోకి దింపింది. పశ్చిమ బెంగాల్ లో అమలు చేసిన ఫార్ములానే ఇక్కడే అనుసరించా లని నిర్ణయించారు. ఇందు కోసం కీలక నేతలకు బాధ్యతలు అప్పగించారు.



తెలంగాణ పైన బీజేపీ ఈ సారి కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఇప్పటికే నేతల మధ్య విభేదాల పైనా హెచ్చరికలు చేస్తోంది. నేతలు సమన్వయంతో పని చేయాలని.. లేకుంటే ఎలాంటి చర్యల కైనా వెనుకాడేది లేదని పార్టీ తేల్చి చెబుతోంది. ఇదే సమయంలో బెంగాల్ లో రికార్డు మోజార్టీ సాధించిన బీజేపీ తెలంగాణలోనూ అదే ఫార్ములా అనుసరించాలని డిసైడ్ అయింది. బెంగాల్ లో ఎన్నికలకు రెండేళ్ల ముందు నుంచే ప్రణాళికలను అమలు చేసి సక్సెస్ అయింది.

అందులో భాగంగా బీజేపీ కోసం ప్రధానంగా పని చేసే రెండు ఎన్నికల స్ట్రాటజీ టీంలు.. ఏబీఎం, జార్విస్ సంస్థలు రంగంలోకి దిగాయి. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు.. బీజేపీ బలాలు-బలహీనతల తో పాటుగా కొత్త వ్యూహాల పైన పార్టీకి నివేదికలు ఇవ్వనున్నాయి. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయనున్నాయి. ఇక.. అమిత్ షా టీం నేరుగా తెలంగాణ బాధ్యతలు పర్యవేక్షిస్తోంది. పశ్చిమ బెంగాల్ లో గెలిచిన తరువాత బీజేపీ వై నాట్ తెలంగాణ నినాదం వినిపిస్తోంది. మమత ను ఓడించిన వ్యూహాలే తెలంగాణలోనూ అమలు చేయటం ద్వారా అధికారం దక్కుతుందనే నమ్మకంతో పార్టీ నేతలు ఉన్నారు. ఇందు కోసం పార్టీ అధినాయకత్వం నమ్మే రెండు పొలిటికల్ కన్సెల్టెన్సీలకు బాధ్యత అప్పగించింది. వీరితో పాటుగా పార్టీ ముఖ్య నేతల టీంలు రంగంలోకి దిగాయి. వీరు నేరుగా బీఎల్ సంతోష్ కు రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## రాహుల్ గాంధీ ధర్నాకు

# రేవంత్ రెడ్డి మద్దతు



**హైదరాబాద్:** ప్రధాని మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ అగ్రనేతలు చేపట్టిన నిరసనకు సీఎం రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పేపర్ లీకేజీ, పరీక్షల్లో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న యువతకు కాంగ్రెస్ అగ్రనేతలు అండగా ఉన్నారని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. దేశ యువతకు పూర్తి మద్దతు ప్రకటించారు. నీట్ వివాదం, పేపర్ లీకేజీ వంటి ఘటనలకు బాధ్యత వహిస్తూ.. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసన.. పార్లమెంటు మార్చ్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. పార్లమెంటు ముట్టడికి వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం.. వాటికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో.. గురవుతోంది.

## కాంగ్రెస్ వచ్చాకే..

# రైతులకు కష్టాలు



**లక్షెట్టిపేట, జూలై 21 :** గత బీఆర్ఎస్ హయాంలో రైతులు రాజులుగా బతికారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రైతులకు లేని కష్టాలు వచ్చాయ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ ఆర్ అన్నారు. లక్షెట్టిపేటలో సోమవారం బీఆర్ఎస్ పా ర్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఆ యన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటై 32 నెలల్లో రైతుబంధు నాలుగు సార్లు ఎగ్గొట్టిందన్నారు. సీఎంకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నా రు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చే యూ రియాకు యాప్ పెట్టి అస్టకష్టాలు పెడుతుందన్నారు. రేవంత్ చేతకాని పాలన వల్ల రైతులు పండించే పం టలకు సరైన సమయానికి నీరు రాదని, యూరియా దొరకదని, ఇవన్నీ లేకున్నా అష్టకష్టాలు పడి రైతులు వాళ్లకు తోచినట్లు పంట సాగు చేసి ధాన్యం కొను గో లు కేంద్రాలకు మండిపడ్డారు.

## తెలంగాణలో కొత్తగా స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్..

# హైడ్రా, ఈగల్ తరహాలో..

**హైదరాబాద్:** రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతూ, ఖజానాను గుల్ల చేస్తున్న అక్రమార్కులు, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకో వడానికి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల కొరత రాకుండా ఉండాలంటే ఆదాయ వనరులను పెంచుకోవడమే కాకుండా.. అందులో జరుగుతున్న అక్రమాలను అరికట్టడం అత్యంత కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ భూముల ఆక్రమణల నిరోధానికి ఏర్పాటు చేసిన హైడ్రా, మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకొచ్చిన ఈగల్ తం హాలోనే... రాబడి పెంచే శాఖల్లో జరిగే లీకేజీలను అరికట్టడానికి ప్రత్యేకంగా స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నెలకొల్పాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.



సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి రావలసిన వాస్తవ ఆదాయం ఆశించిన స్థాయిలో రాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబడి తగ్గుతున్న తీరుపై ఆరా తీసిన సందర్భంగా.. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అక్రమాల వల్లే ఖజానాకు విపరీతమైన నష్టం జరుగుతోందని అధికారులు ప్రాథమిక నివేదికలు ఉంచారు. ముఖ్యంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరులు, పౌర సరఫరాలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల వంటి కీలక శాఖల్లో భారీగా లీకేజీలు జరుగుతున్నట్లు ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలు సేకరించింది. పన్నుల ఎగవేత, అక్రమ రవాణా, నకిలీ రిజిస్ట్రేషన్లు, మైనింగ్ దోపిడీ వంటి చర్యల ద్వారా కొందరు వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

# ఓట్ల మీద ఉన్న శ్రద్ధ..

## నీటి బొట్ల మీద పెట్టు..

**- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు హితవు**




**హైదరాబాద్:** కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీ నివాసం దగ్గర

# రాహుల్ ధర్నా

**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. నిన్న( సోమవారం) జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఇంటర్‌నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. నిన్న( సోమవారం) జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన



లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్నారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కోడి చెరువు భూములను పవన్ కళ్యాణ్ ఆక్రమించలేదు

# హైడ్రా రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** కోడి చెరువు భూముల వివాదంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. చట్టబద్ధంగానే పవన్ కళ్యాణ్ ఆ భూమిని కొనుగోలు చేశారని తేల్చి చెప్పారు. ప్రస్తుతం అందులో 6, 7 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అయితే.. చెరువును ఆక్రమించడం, మట్టి నింపడం లేదా నీటి ప్రవాహాన్ని అడ్డుకునే నిర్మాణాలు చేపట్టినట్లు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. చెరువులో కంచె వేయడం మాత్రమే నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు చెందిన జన్వాడ కోడి చెరువు భూముల వివాదంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ భూమి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో ఉన్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. అయితే కోడి చెరువును ఆక్రమించడం లేదా అందులోని నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించేలా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో.. రాజకీయ వర్గాల్లో



కొనసాగుతున్న వివాదానికి కొత్త మలుపు తిరిగింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2014లోనే పవన్ కళ్యాణ్ జన్వాడలో సుమారు 10 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత 2016-17లో జరిగిన రీ మార్కింగ్ ప్రక్రియలో ఆ భూమిలో సుమారు 6 ఎకరాల నుంచి 7 ఎకరాల భూమి.. కోడి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చినట్లు గుర్తించారు. మిగిలిన 3 ఎకరాల నుంచి 4 ఎకరాలు మాత్రం ఎఫ్‌టీఎల్ వెలుపల ఉన్నాయని హైడ్రా కమిషనర్ తెలిపారు. చెరువు పరిధిలో పట్టా భూములు ఉండటం అసాధారణం కాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని.. అలాంటి భూముల్లో వ్యవసాయం చేయవచ్చని చెప్పారు. అయితే చెరువును దెబ్బతీసే నిర్మాణాలు, నీటి ప్రవాహాన్ని అడ్డుకునే పనులు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ భూమిలో పవన్ కళ్యాణ్ అలాంటి ఉల్లంఘనలు ఏవీ గుర్తించలేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేసిన తప్పు ఏదైనా ఉందంటే చెరువు పరిధిలో కంచె ఏర్పాటు చేయడమేనని ఏవీ రంగనాథ్ వ్యాఖ్యానించారు. చెరువు పరిధిలో ఫెన్సింగ్ చేయకూడదని.. అయితే దానికితప్ప చెరువును పూడ్చివేయడం, మట్టి నింపడం లేదా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. ఇక తమ విచారణలో తెలిపారు.

## ఇరాన్ ను పాతికేళ్లు వెనక్కు నెట్టాం..

## అంతం చేసే వరకూ వదలం

**: ట్రంప్ సంచలనం**



**అమెరికా :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ కు తీవ్ర హెచ్చరి కలు జారీ చేశారు. ఇరాన్ లోని ప్రముఖ న్యూక్లియర్ కేంద్రం అయిన నతాంజ్ న్యూక్లియర్ సైట్ ను పేల్చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దాడిని ఆపలేదని స్పష్టం చేశారు. ఇరాన్ పై ఎంతలా దాడి చేశామో అక్కడి ప్రజలు, నాయకులకు మాత్రమే తెలుసని మిగతా వారికి తెలియదని ట్రంప్ అన్నారు. ఈ దాడులతో ఇరాన్ కోల్పోయిదాన్ని పొందడానికి మరో 20 నుంచి 25 ఏళ్లు పడుతుందని అన్నారు. అయితే మేము రేపే ఇరాన్ నుంచి వెళ్లిపోయినా అది తమకు పెద్ద విజయమే అని అన్నారు. కానీ తాము ఇరాన్ అంతు చూసేవరకూ వెనకడుగు వేయమని తెలిపారు. ఇక ఇరాన్- అమెరికా మధ్య భీకర పోరు కొనసాగుతూనే ఉంది. కువైట్, బహ్రెయిన్ లోని అమెరికా మిలిటరీ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇరాన్ కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్పష్టం చేసింది. ఈ రెండు దేశాల్లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ పైనా క్షిపణులు ప్రయోగించినట్లు పేర్కొంది. మరోవైపు గత పది రోజులుగా ఇరాన్ లోని అనేక ప్రాంతాలు, స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేస్తోంది.

# విద్యుత్ షాక్ తోవ్యక్తిమృతి



పాపన్నపేట,జూలై,21, (మెదక్ టుడే న్యూస్)

వ ం డ ల ప రి ధి లో ని పొ డ్చె న్ ప ల్లి గ్రామంలోమంగళవారం ఉదయం విషాదకర సంఘటనచోటుచేసుకుంది. ఇంటివద్దసంపు నుంచిట్యాంక్కునీటినిఎక్కించేప్రయత్నంలో విద్యుత్ షాక్‌కు గురై గ్రామ సర్పంచ్ వెంకటయ్య (ఏసు) తండ్రి ఏరోళ్లకిష్టయ్య (56)మృతిచెందారు. పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఏరోళ్లకిష్టయ్య మంగళవారం ఉదయం ఇంటి వద్ద ఉన్న సంపు నుంచి మోటారు ద్వారాఇంటిపై ఉన్నట్యాంక్‌కు నీటినిఎక్కించేప్రయత్నంచేస్తుండగా, వర్షంకారణం గా తడివాతావరణం లోప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు.ఈ విషయం గమనించిన కుటుంబికులు వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బంది తో సంఘటనా స్థలానికిచేరుకునిపరిశీలించి.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంమెద క్ఏరియాఆస్పత్రికితరలించి, కుటింబికుల పిర్యాదుమేరకుకేసునమోదుచేసిదర్యాప్తు _చేపట్టారు. కాగామృతుడికిభార్యకమలమ్మ, వివాహంఅయినఇరువురు కుమార్తెలు, స్థానిక సర్పంచ్ ఏసు కుమారుడు ఉన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.




మెదక్,జూలై,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా,




నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు.అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యువరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 83 % శాతం పూర్తి చేశామని, నిర్ణీత వ్యవధిలోనే అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి,నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ , ఎన్నికల సూపర్డెంట్ పాల్గొన్నారు.

# కుర్తివాడలో అక్రమ ఇసుక నిల్వలు గుర్తింపు--154 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక సీజ్




పాపన్నపేట,జూలై,21,(మెదక్ టుడే న్యూస్)

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని కుర్తివాడ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఏడీ మైన్స్, ఆర్ఐ-ఏడీ మైన్స్ పాపన్నపేట రెవిన్యూ అధికారులు పోలీసు సిబ్బంది సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గ్రామంలోని 29 వేర్వేరు ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను గుర్తించారు. మొత్తం 154 ట్రాక్టర్ ట్రిప్పులకు సమానమైన ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు ఏడీ మైన్స్ అధికారులు అంచనా వేశారు.గుర్తించిన ఇసుకను అధికారులు సీజ్ చేసి, కుర్తివాడ గ్రామ పాలనాధికారి(జీపీవో) ఆధీనంలో ఉంచారు. అక్రమ ఇసుక నిల్వలపై తదుపరి చర్యలు మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం చేపడతామని అధికారులు తెలిపారు.

# మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్.

- అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు:
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్
- తప్పుగా డాక్యుమెంట్లు అప్లోడ్ చేసినా చర్యలు --
- ఇకపై మీ సేవలో డిజిటల్ రశీదులు



మెదక్,జూలై,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

మెదక్ జిల్లా పరిధిలోని పలు మీ సేవ కేంద్రాలను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన (ఎస్ ఎస్ సి) మెమో ప్రింట్, యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్, వ్యవసాయేతర మార్కెట్ విలువ తదితర సేవలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.ప్రతి దరఖాస్తును అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని,తప్పుగా డాక్యుమెంట్లు అప్లోడ్ చేస్తే సంబంధిత ఆపరేటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.కులం,ఆదాయం, నివాసం, జనన, మరణం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, నేటివిటీ, గ్యాప్, నాన్-క్రీమీ లేయర్ వంటి సర్టిఫికెట్లను అవసరమైనన్ని సార్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మీ సేవ కేంద్రాలు పనిచేయాలని, ఆపరేటర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవ, భూభారతి సహా అన్ని ఆన్‌లైన్ సేవలను సమర్థంగా అందించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సిటిజన్ చార్టర్, భూభారతి ఫ్లెక్సీలు, మీ సేవ లోగోతో పాటు తహసీల్దార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, పరిష్కారం కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.కళ్యాణలక్ష్మి,యూడీఐడీ (సదరం), జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు.ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ నాణ్యమైన సేవలు అందించాలని ఆపరేటర్లకు సూచించారు.నిర్ణీత ప్రభుత్వ రుసుము కంటే అధికంగా వసూలు చేసినట్లు తేలితే సంబంధిత మీ సేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు పూర్తి ఆన్‌లైన్, కాగిత రహిత విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు.గ్రామ పాలనాధికారులు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లు అందుబాటులోకి వచ్చాయని,దరఖాస్తుల స్వీకరణ నుంచి తహసీల్దార్ ఆమోదం వరకు మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే కొనసాగుతుందని వివరించారు.కొత్త విధానం ప్రకారం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసిన వెంటనే దరఖాస్తుదారుడి నమోదిత మొబైల్ నంబర్‌కు డిజిటల్ రశీదు (ఎస్ఎంఎస్) అందుతుందని తెలిపారు. అందులో అప్లికేషన్ నంబర్, సేవ పేరు, చెల్లించిన ఫీజు వివరాలు, రశీదు డౌన్‌లోడ్ చేసుకునేందుకు హైపర్‌లింక్ ఉంటుందని చెప్పారు.ఆ లింక్ ద్వారా రశీదును ఎప్పుడైనా వీక్షించవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు లేదా ప్రింట్ తీసుకోవచ్చని తెలిపారు.ఈడిజిటల్ విధానం వల్ల కాగితపు రశీదులు పోగొట్టుకునే సమస్య ఉండదని, అవసరమైతే అదే సందేశాన్ని మళ్లీ పంపించుకునే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ వెల్లడించారు.ఈతనిఖీల్లో పలువురు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి: కాట శ్రీనివాస్ గౌడ్






పటాన్‌చెరు, జూలై 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఏ సూపర్వైజర్లతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కోఆర్డినేటర్లు నాగరిగారి ప్రీతం, గూడూరు శ్రీనివాస్ పాల్గొని.. క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ చేపడుతున్న ఎన్యూమరేషన్, ఫారమ్‌ల నింపుదల, ఓటర్ల వివరాల సేకరణ, అలాగే ఇతర కార్యాచరణల పురోగతిపై సమీక్ష జరిపారు. ఫీల్డ్ స్థాయిలో సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, మార్గదర్శకాలు అందజేశారు."ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, ఎటువంటి పొరపాట్లు లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలి. అర్హులైన ప్రతి ఒక్క ఓటరు పేరు జాబితాలో కచ్చితంగా నమోదయ్యేలా బీఎల్ఏ సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో అంకితభావంతో పనిచేయాలి.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బీఎల్ఏ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో యువకుడికి ఏడాది జైలు

- రూ.50 వేల జరిమానా విధించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు
- చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
- సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్




మెదక్,జూలై,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను షేర్ చేయడం, సర్క్యులేట్ చేయడం వంటి నేరాలకు పాల్పడిన తూప్రాన్‌కు చెందిన అరిగే శివకుమార్ (20) కు పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. తూప్రాన్ పట్టణానికి చెందిన శివకుమార్ డిగ్రీ చదువుతున్నాడు. చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను షేర్ చేస్తున్నాడనే అనుమానంతో పోలీసులు అతడి ఫోన్‌ను పరిశీలించగా, ఒక వ్యక్తి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సృష్టించి ఇతరులకు అశ్లీల కంటెంట్‌ను పంపుతున్నట్లు గుర్తించారు. సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో ఐపీ అడ్రస్, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని గుర్తించారు. తూప్రాన్ ఎస్ఐ శివానందం 12 మే 2026 న కేసు నమోదు చేయగా, అప్పటి ఐఓ, తూప్రాన్ సీఐ రంగకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుభావాలి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను చూడడం, కలిగి ఉండడం, షేర్ చేయడం, సర్క్యులేట్ చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రచారం చేసే వారిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు.చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్క రూ బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యక లాపాలు ఎక్కడైనా గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో యువకుడికి ఏడాది జైలు

- రూ.50 వేల జరిమానా విధించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు
- చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
- సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్





మెదక్,జూలై.21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను షేర్ చేయడం, సర్క్యులేట్ చేయడం వంటి నేరాలకు పాల్పడిన తూప్రాన్‌కు చెందిన అరిగే శివకుమార్ (20) కు పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. తూప్రాన్ పట్టణానికి చెందిన శివకుమార్ డిగ్రీ చదువుతున్నాడు. చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను షేర్ చేస్తున్నాడనే అనుమానంతో పోలీసులు అతడి ఫోన్‌ను పరిశీలించగా, ఒక వ్యక్తి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సృష్టించి ఇతరులకు అశ్లీల కంటెంట్‌ను పంపుతున్నట్లు గుర్తించారు. సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో ఐపీ అడ్రస్, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని గుర్తించారు. తూప్రాన్ ఎస్ఐ శివానందం 12 మే 2026 న కేసు నమోదు చేయగా, అప్పటి ఐఓ, తూప్రాన్ సీఐ రంగకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుభావాలి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను చూడడం, కలిగి ఉండడం, షేర్ చేయడం, సర్క్యులేట్ చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రచారం చేసే వారిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఎక్కడైనా గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# జిన్నారం సర్వే నెం. 1 బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



సంగారెడ్డి బ్యూరో, జులై 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామంలోని సర్వే నెం. 1 భూ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతిక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిన్నారంలోని సర్వే నెం. 1 పరిధిలోని 150 ఎకరాల భూ బాధితులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో హెచ్‌ఎండీఏకు భూమి కేటాయించినప్పటికీ ప్లాట్లు, సరిహద్దులు కేటాయించకపోవడం వల్ల రైతులు అభద్రతాభావాన్ని ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెం. 1 ని ధరణి పోర్టల్ నుండి తొలగించడం వల్ల రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ ఫలాలు అందక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కోసం ఈ భూమిని టీజీఐఐసీకి బదిలీ చేయాలని, గుమ్మడిదల తరహాలో ఎకరానికి రూ. 60 లక్షల నష్టపరిహారంతో పాటు 100 చదరపు గజాల ఇంటి ప్లాట్‌ను అర్హులైన రైతులందరికీ అందించేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. రైతులకి సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, బాధిత రైతులు పాల్గొన్నారు.

# బెంగళూరులో ఆగస్టు 7న బీసీ జాతీయ మహాసభ: పోస్టర్ ఆవిష్కరణ





పటాన్‌చెరు, జులై 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ఆగస్టు 7న కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్వహించనున్న బీసీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ చేతుల మీదుగా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి పాండు, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, సంగారెడ్డి జిల్లా బీసీ యువత అధ్యక్షుడు గౌరగంటి రమేష్ కుమార్, టీజీవీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు లాడే బాలు తదితరులు పాల్గొన్నారు. వివిధ కుల సంఘాల మరియు బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మహాసభను బీసీ సమాజం విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

# బడిబాటలో మృత్యు గుంతలు: మోడల్ స్కూల్ రోడ్డు దుస్థితి

చేగుంట జూన్ 21 మెదక్ టుడే న్యూస్



చేగుంటమండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలోని రహదారి అధ్వాన్నంగా మారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై నిత్యం వందలాది మంది విద్యార్థులు ఈ మార్గంలోనే ప్రయాణిస్తున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనల మధ్య బడికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వర్షాకాలంలో ప్రమాద ఘంటికలు: ముఖ్యంగా వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు నిలిచిపోయి రోడ్డు ఏది, గుంత ఏది తెలియని పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోవడం, ఆటోలు బోల్తా పడటం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ రోడ్డును వెంటనే మరమ్మతు చేసి, బీటీ రోడ్డు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు అధికారులను, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.

# చెరువుల సంరక్షణలో రాజీ లేదు: పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- ఆక్రమణలకు పాల్పడితే కఠినమైన క్రిమినల్ కేసులు
- నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం



పటాన్ చెరు, జులై 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

అమీన్పూర్, పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలోని చెరువుల అభివృద్ధి మరియు సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం పెద్దపీట వేస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ పరిధిలోని స్థలాలను ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని చెరువుల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల తొలగింపుపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాఘవేంద్ర కాలనీ ఀ జంగంకుంట అభివృద్ధి: బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల పోచమ్మ కుంట, అలాగే అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జంగంకుంటల సరిహద్దులను శాస్త్రీయంగా నిర్ధారించాలని అధికారులను కోరారు. తద్వారా స్థానికులకు మెరుగైన వాతావరణం అందించేలా సుందరీకరణకు వెంటనే సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆక్రమణలపై కొరడా: వడక్పల్లి గ్రామ చెరువు బఫర్ జోన్ పరిధిలో ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ నిబంధనలను అతిక్రమించి ప్రహరీ గోడ నిర్మించిందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, ఆక్రమిత నిర్మాణాన్ని తక్షణమే తొలగించి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ తరాలకే నీటి వనరులు: చెరువులు మన ప్రాంతపు జీవనాడి అని, భావితరాలకు స్వచ్ఛమైన నీటి వనరులను అందించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువుల రక్షణ పట్ల ప్రజలు, యంత్రాంగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నిబంధనలను ఉల్లఘించి ఆక్రమణలకు పాల్పడే ఏ ఒక్కరినీ వదిలేది లేదని, చట్టపరంగా కఠినమైన క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డీఈ బాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు





చేగుంట జులై 21 మెదక్ టుడే న్యూస్

చేగుంట లో గాంధీ చౌరస్తా వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టీపిసిసి జనరల్ సెక్రటరీ శంబుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, దౌల్తాబాద్ ఎఎంసి చైర్మన్ కనకయ్యా యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# హైకోర్టులో సర్పంచ్ కోండి రాజలక్ష్మిస్వామి కి ఊరట

చేగుంట జూలై 21 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం పోలంపల్లి గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి ని పదవి నుంచి తొలగిస్తూ మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ జారీచేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చింది. కోండి రాజ్యలక్ష్మి స్వామి సర్పంచ్ గా యథావిధిగా విధులు కొనసాగించాలని కోర్టు ఆదేశించినట్లు అడ్వకేట్ నరేశ్ తెలిపారు. తనను సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం విధులు కొనసాగించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు .


[ 3304 ]
HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
MONDAY, THE TWENTIETH DAY OF JULY
TWO THOUSAND AND TWENTY SIX
:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE NAMAVARAPU RAJESHWAR RAO
I.A.No. 1 OF 2026
IN
WP NO: 22945 OF 2026

Between

Smt. Kondi Rajya Laxmi, W/o. Kondi Swamy

Petitioner

AND

1. The State of Telangana,, Rep. by its Principal Secretary, Panchayath Raj Department, Secretariat, Hyderabad, Telangana State.
2. The Panchayath Raj Department, Rep. by its Commissioner, Government of Telangana, Secretariat, Hyderabad, Telangana State.
3. The District Collector,, Panchayat Wing, Medak District, Telangana.
4. The Additional Collector, (local bodies) Medak District, Telangana.
5. The District Panchayath Officer (DPO),, Medak District, Telangana.
6. The Divisional Panchayath Officer (DLPO),, Toopran Medak District, Telangana
7. The Mandal Panchayat Officer,(MPO), Chegunta Mandal, Medak District.
8. The Mandal Panchayath Development Officer (MPDO), Masaipet Division, Medak District, Telangana.
9. The Gram Panchayat, Rep by its Secretary, Polempalli Village, Medak District

Respondents

Counsel for the Petitioner: SRI NARESH KALERU

Counsel for the Respondents: GP FOR PANCHAYAT RAJ RURAL DEV

Petition under Section 151 of C.P.C praying that in the circumstances stated in the affidavit filed in support of the petition, the High Court may be pleased to suspend the Suspension order issued by the respondent No.3 vide proceedings U.No. 146/2026/A1- Panchayat / wing., Dt 10-07-2026/ as well as continue the



మెదక్ టుడే దిన పత్రిక
బుధవారం, 22 జూలై 2026

# ఒక్క ఓటూ వదలొద్దు: బీఎల్ఏలకు కాంగ్రెస్ నేతల దిశానిర్దేశం



**చేగుంట జులై 21 మెదక్ టుడే న్యూస్**

చేగుంటగ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం దుబ్బాక నియోజకవర్గ ా×= ఇన్‌చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్ మరియు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేగుంట మండల బీఎల్ఏలు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను 100% పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటినీ సందర్శించాలని సూచించారు.బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు రివార్డ్: "మంచిగా పని చేసిన బీఎల్ఏలను రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రితో కలిసి ఫోటో తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాను" అని శంబూల శ్రీకాంత్ గౌడ్ హామీ ఇచ్చారు. దీంతో సమావేశంలో ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గ బీఎల్ఏ కో-ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, పట్టణ ఉపసర్పంచ్ రఫీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలిగానే రంగంలోకి జెసిపి తో స్కూల్ డ్రైనేజీ బాగు చేసిన సర్పంచ్ స్రవంతి సతీష్







**చేగుంట జులై 21 మెదక్ టుడే న్యూస్**

చేగుంట గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు, వర్షపు నీరు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచారు.స్థానికులు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే, ఆమె హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకుని దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.జేసీబీని రప్పించి కాలువలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేశారు. డ్రైనేజీ మరమ్మతు పనులు పూర్తి చేయించడంతో పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు మొత్తం బయటకు వెళ్లిపోయింది."పిల్లల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదు. ప్రతి వర్షానికి ఇలాంటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం" అని సర్పంచ్ స్రవంతి సతీష్ తెలిపారు.సర్పంచ్ తక్షణ స్పందనపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ రఫీ,సంద్రుగు శ్రీకాంత్, , తలారి లింగం, యాదగిరి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నరసింహులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అధికారులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసంపై నీలినీడలు




**హనుమకొండ:** నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టి న రాజీవ్ యువ వికాస పథకం అటకెక్కినట్టేనా? రెండేళ్ల క్రితం ఈ పథకం తెరమీదికి వచ్చింది. యూనిట్ల మంజూరీ కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులు ప్రస్తుతం అతీగతీ లేకుండా పోయాయి. దరఖాస్తుదారులు రుణాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. దీని గురించి ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేదు.దరఖాస్తుదారులు సంబంధిత కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ పథకం విషయంలో అధికారులకు కూడా స్పష్టత లేకపోవడంతో ఏమీ చెప్పలేక పోతున్నారు. ప్రభుత్వం మొదట్లో రాజీవ్ యువ వికాస పథకం గురించి గొప్పగా ప్రచారం చేసింది. నిరుద్యోగ యువతకు లేనిపోని ఆశలు కల్పించింది. 2025 జూన్ 2 నుంచి అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువత నుంచి ధరఖాస్తులను స్వీకరించింది. మంజూరైన యూనిట్ల మేరకు పత్రాలను అర్హులకు పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. చివరి క్షణంలో రుణాల పంపిణీ వాయిదా పడింది. తాజాగా తిరిగి ప్రభుత్వం ఈ పథకంపై ఆశలు రేపడంతో యువత ఎదురుచూస్తోంది.

# వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం.. జోగినిలకు ప్రాముఖ్యం



**హైదరాబాద్, జులై 21:** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. దర్శనాలు, వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని జజుజా గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరు తాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయి: మంత్రి పొన్నంమహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా

# మూడేళ్లయినా.. నో 'కేవైసీ'!



**సంగారెడ్డి:** నిజమైన లబ్ధిదారులకే రేషన్ అందేలా చూడటం కోసం రేషన్‌కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్డులోని సభ్యులందరూ రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచిందింది. కానీ, ఈ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. రేషన్‌కార్డులో సభ్యులకు అన్నపూర్ణ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 10 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 35 కిలోలు, ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అయితే, కార్డుల్లో సభ్యులుగా ఉన్నవారు చనిపోయినా వారి పేర్లు కార్డులో కొనసాగుతున్నాయి.వారికి పేరిట కుటుంబ సభ్యులు రేషన్ కోటా తీసుకుంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి తొలగించేందుకు ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. ఈమేరకు లబ్ధిదారులు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ పాస్ మిషన్‌లో వేలి ముద్ర వేయడం ద్వారా కేవైసీ నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ, రేషన్‌కారు లబ్ధిదారులు ఈ-కేవైసీ చేసుకోవడంలో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. మూడేళ్లలో పలుమార్లు గడువు పొడిగించినా ఇంకా వందశాతం పూర్తికాలేదు. తాజాగా ఈ నెల 31 వరకు ప్రభుత్వం పొడగించింది. అప్పటికీ ఈ-కేవైసీ పూర్తిచేయకపోతే లబ్ధిదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉంటుందని అధికారు లు స్పష్టం చేస్తున్నారు.వేలాది మంది దూరంసంగారెడ్డి జిల్లాలో 15,08,162 మంది రేషన్‌కార్డు లబ్ధిదారులు ఉండగా ఇప్పటివరకు 11,66,189 మంది (77.33 శాతం) ఈ-కేవైసీ నమోదు చేసుకున్నారు. ఇంకా ఇంకా 3,41,973 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు. మెదక్ జిల్లాలో రేషన్ ఈకేవైసీ 80.03 శాతం పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 2,41,832 కార్డులు... 7,90,304 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేసుకున్నవా రు 6,32,457 మంది, ఇంకా 1,57,847 మంది కేవైసీ పూర్తిచేయలేదు. కొన్నిచోట్ల మృతిచెందిన వారి పేరిట ప్రతీ నెల ఉచితంగా రేషన్ తీసుకు ంటున్నారు. ఎవరైతే ఈ-కేవైసీ నమోదు చేసుకోరో వారి కోటాను నిలిపివేయను న్నారు. సంగారెడ్డి: తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు మరోసారి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈమేరకు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులకు ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. సంగారెడ్డి జిల్లాలో 4,47,375 తెల్ల రేషన్ కార్డులు ఉండగా, 15,08,162 మందికి ప్రతీ నెల సుమారు 9,542 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 2,41,832 తెల్లకార్డుల్లో 7,90,304 లబ్ధిదారులకు 4వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తున్నారు.ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల బియ్యం... ఒకేసారి ఆగస్టులో ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత వేసవిలోనూ మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో లబ్ధిదారులు ప్రతీనెల రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం తప్పనుంది. కానీ, మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఒకేసరి ఇవ్వడంతో రేషన్‌దుకాణాల్లో స్థలం లేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# 'ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి'




**కొత్తగూడెం, జూలై 21 :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్బీఓ పరిధిలోని సీఎఫ్ఎల్ ప్రతినిధులు, సీఎస్‌పీలతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజినల్ మేనేజర్ పిజిఎన్ శర్మ మాట్లాడుతూ.. సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు బ్యాంకింగ్ సేవల వినియోగాన్ని మరింత విస్తరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాల్లో కేవైసీ (ఖ్జ) అప్‌డేట్ చేయని ఖాతాదారులకు వెంటనే రీ-కేవైసీ పూర్తి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త బ్యాంకు ఖాతాలు తెరవడానికి సీఎస్‌పీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యేలా సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు సమిష్టిగా పనిచేసి ఆర్థిక చేర్పును మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, కొత్తగూడెం ఆర్బీఓ ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, పీ పాయింట్ జిల్లా మేనేజర్ భానోత్ కిషోర్, సిఎఫ్ఎల్ సి సి, నాగేందర్, పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సీఎస్‌పీ, సిఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్.



**హైదరాబాద్ :** తెలంగాణలో చాలా రోజుల తర్వాత వర్షాకాలం ఫీల్ కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గత రెండ్రో జులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఆసిఫాబాద్, జగిత్యాల జిల్లాల్లో రాత్రి వేళల్లో కుండపోత వర్షం కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదు కానంతగా వర్షపాతం నమోదు కావడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 124 మి.మీ, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 109.5 మి.మీ వర్షపాతం రికార్డైంది.కాగా, రానున్న 24 గంటలు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజంతా ముసురు పడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే మూడు గంటల్లో సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి , ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే మెదక్, సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తేలికపాటి మెదక్, సిద్దిపేట, జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు పడవచ్చునని అంచనా వేస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం






**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సూచించిన సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది.కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాది ,కారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీ యమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..